క్లుప్తంగా

జాతీయ జెండాల పంపిణీ



ములుగు రూరల్: సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ ఆధ్వర్యంలో జంగాలపల్లి క్రాస్‌రోడ్డులో ఇంటింటికీ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కమాండెంట్ ఆర్కే పాండా మాట్లాడుతూ.. దేశ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి మువ్వెన్నల జెండాను సగర్వంగా ఎగరవేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ కమాండెంట్ రాజేష్ తివారి, డిప్యూటీ కమాండెంట్ రజిత, ఇన్‌స్పెక్టర్ హనుమంతరావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు..



ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతలు అచ్చు క్రాంతికుమార్‌రెడ్డి, సతీష్‌రెడ్డి గురువారం స్కూల్ బ్యాగులు, కంపాక్స్‌లు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వెంకటాపురం(కె): పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సోడి అశోక్ అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొక్కాల, వీఆర్‌కేపురం, వెంగళరావుపేట పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు తాగేందుకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున్, రాజు, వంశీ తదితరులు ఉన్నారు.

ములుగుపల్లిలో గ్రామసభ



మహాముత్తారం: వికసిత్ భారత్ వికసిత గ్రామ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పిరమల్ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో మోడల్ గ్రామ పంచాయతీగా తయారు చేయుటకు గ్రామసభలో గ్రామప్రజలందరికీ విద్యావైద్యం, తాగునీరు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, మెడికల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'విడియాల' తోడ్పాటు అభినందనీయం



నల్లబెల్లి : మండలంలోని మేడపల్లి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు రాంపూర్‌కు చెందిన ఎన్ఆర్ఐ విడియాల గీత–సుధాకర్‌రావు దంపతులు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని మాజీ సర్పంచ్ చింతపట్ల సురేష్ అన్నారు. 2023–24 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు గీత–సుధాకర్‌రావు దంపతులు పంపించిన నగదు పురస్కారాలను సురేష్ గురువారం అందజేసి మాట్లాడారు. పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా గీత–సుధాకర్‌రావు దంపతులు సుధాకర్‌రావు అతడి తల్లిదండ్రులు సూడమ్మ–గోపాల్‌రావు జ్ఞాపకార్థం 16 ఏళ్లుగా నగదు ప్రోత్సాహకం అందిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గీత–సుధాకర్‌రావు అందిస్తున్న ప్రోత్సాహకాన్ని విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన చందన, పూజితలకు రూ.5 వేల చొప్పున, ద్వితీయ స్థానంలో నిలచిన నందిని, అంజలి, కీర్తనలకు కలిపి రూ.5 వేల నగదు అందజేశారు. అలాగే హైస్కూల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన క్రమంలో చందనకు రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన నందనికి రూ.5 వేలు ప్రోత్సాహకం అందించి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు విడియాల ప్రభాకర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు ఎ.కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమారస్వామి, కీర్య, జవహర్, వాల్య, సోమ, అనంతగిరి, కృష్ణమూర్తి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన జాతీయ జెండా

78వ స్వాతంత్ర్య వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, స్వచ్ఛంద సంస్థల, కుల సంఘాల, పలు పార్టీల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం: జెండాకు వందనం చేస్తున్న నాయకులు



ములుగు రూరల్: గట్టమ్మ ఆలయం వద్ద..



ఎస్ఎస్‌తాడ్వాయి: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



వాజేడు: తహసీల్దార్ కార్యాలయంలో..



కన్నాయిగూడెం: తహసీల్దార్ కార్యాలయంలో..



ఏటూరునాగారం: పోలీస్‌స్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న ఎస్సై తాజొద్దీన్



ఏటూరునాగారం: మహనీయుల వేషధారణలో విద్యార్థులు



ఏటూరునాగారంలో..



వాజేడు: కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



గోవిందరావుపేట: చల్వాయి కేజీబీవీలో..



చెల్పాకలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద..



కన్నాయిగూడెం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



వెంకటాపురం(ఎం): జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సదానందం



వెంకటాపురం(ఎం): జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ రాజు



గోవిందరావుపేట: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సృజన్‌కుమార్



ఏటూరునాగారంలో..



ములుగు రూరల్: బీజేపీ జిల్లా కార్యాలయంలో..



వెంకటాపురం(కె): జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ లక్ష్మీరాజయ్య



కన్నాయిగూడెం: జెండా ఎగురవేస్తున్న ఏపీడీ వెంకటనారాయణ



వాజేడు: పీఏసీఎస్ కార్యాలయం వద్ద..

బోర్డులకే పరిమితం!



రాఘవపట్నంలో చెట్ల మధ్య క్రీడా ప్రాంగణం



మొట్లగూడెం క్రీడా ప్రాంగణం చుట్టూ ఉన్న పెద్ద పెద్ద చెట్లు

- అధ్వానంగా క్రీడా ప్రాంగణాలు
- చెట్లతో నిండిఉన్న మైదానాలు
- పట్టించుకోని అధికారులు

గోవిందరావుపేట: గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారాయి. మండల పరిధిలోని రాఘవపట్నం, మొట్లగూడెంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో కేవలం బోర్డు మాత్రమే కనిపిస్తోంది. క్రీడా ప్రాగణంలో మొత్తం పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో ఆటలు ఆడుకునే విలు లేకుండా పోయింది. పలు గ్రామ పంచాయతీల్లో ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో అందులో ఆటలు ఆడిన దాఖలాలు లేవు. ఒక్కో క్రీడా ప్రాంగణం కోసం గత ప్రభుత్వం రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వెచ్చించింది. క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, ఖోఖో, లాంగ్ జంప్, కబడ్డీ, సింగిల్, డబుల్ బార్లు లాంటి సదుపాయాలతో ఏర్పాటు చేయాలి. కొన్ని క్రీడా ప్రాంగణాలు మాత్రం అలంకరప్రాయంగా బోర్డు మాత్రమే ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల పాఠశాలలు, ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేయగా కొన్ని చోట్ల అడవిని కూడా ఎంచుకోని పెద్ద పెద్ద చెట్లు ఉన్న వాటిని తొలగించకుండా బోర్డులు ఏర్పాటు చేసి బిల్లులు తీసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు మాత్రం చోద్యం చూస్తూ కాలం వెల్లదీస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి క్రీడాకారులకు ప్రాంగణాలను వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదకరంగా రహదారి



మండలంలోని వెంకటాపూర్ నుంచి రామప్ప ఆలయానికి వెళ్లే రహదారిలో సోమికాలువ వద్ద రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని సందర్శించేందుకు దూర ప్రాంతాల నుంచి వాహనాల్లో పర్యాటకులు వస్తుంటారు. కోతకు గురైన రోడ్డు వద్ద అదుపుతప్పి వాహనాలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

– వెంకటాపురం(ఎం)

ప్రశ్నించాల్సిన అధికారి పేరు : రాకేష్, ఆర్అండ్‌బీ ఏఈ
ఫోన్‌నంబర్ : 83339 23854

పరిమితికి మించి తీసుకెళ్లొద్దు

ఏటూరునాగారం: వాహనదారులు పరిమితికి మించి వ్యవసాయ కూలీలను ట్రాలీ ఆటోల్లో తీసుకెళ్లొద్దని ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహించారు. పరిమితికి మించి 20 మంది వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని రామన్నగూడెం రహదారిలో ప్రయాణిస్తున్న వాహనం ఆపి అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణించడం ద్వారా జరిగే నష్టాలు వివరించారు. వాహన యజమానులు డ్రైవర్లు నిబంధనలు పాటించాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్సై తాజొద్దీన్

సన్మానం



సతీశ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కాటారం: మండలంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులకు చేయూతనందిస్తున్న స్వయం కృషి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు కొట్టె సతీశ్‌ను గురువారం సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక జెడ్పీ హై స్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సతీశ్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. హెచ్ఎం ఉమారాణి, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఏటూరునాగారం: కోల్‌కతాలో పీజీ డాక్టర్‌పై లైంగికదాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని గురువారం మండల కేంద్రంలోని వీధుల్లో వైద్యులు ర్యాలీ నిర్వహించారు. దేశంలో మనుషుల ప్రాణాలని కాపాడే డాక్టర్లకు రక్షణ లేదని, ఇటువంటి ఘటనలు జరగకుండా కఠినమైన చట్టాలు ఉండాలని వైద్యులు నాగరాజు, ఉపేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రవితేజ, అభినవ్, భరత్‌రెడ్డి, చరణ్‌దాస్, యోషిత పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



టేకుమట్ల: ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు



మహాముత్తారం: నగదు ఇస్తున్న వైద్యాధికారి

టేకుమట్ల: మండలంలోని వెంకట్రావుపల్లి(బి) గ్రామానికి చెందిన అంకళ్ల దేవేందర్ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో దేవేందర్‌కు అతడి బాల్య మిత్రులు గురువారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కొండ రజితరమేశ్, ఆకుల రవి, నారాయణ, శంకర్, కందుల రవి, నేరేళ్ల కృష్ణ, ఆకుల తిరుపతి, కాసగాని రమేష్, మారయ్య, భిక్షపతి, నేరేళ్ల రమేశ్ ఉన్నారు.

మహాముత్తారం: మండలంలోని కొన్ని సంవత్సరాలు రెండవ ఏఎన్ఎంగా విధులు నిర్వహించిన ముత్తక్క కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. దీంతో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, వైద్యాధికారి సందీప్‌రావు ఆధ్వర్యంలో రూ.20వేల నగదును గురువారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రలో ముత్తక్క కుటుంబ సభ్యులకు అందజేశారు.

వాటర్ డిస్పెన్సర్ బహూకరణ



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలం పెద్దాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన మద్దెల రాములు జ్ఞాపకార్థంగా అతడి కుమారుడు మద్దెల రమేష్ మినరల్ వాటర్ డిస్పెన్సర్‌ను గురువారం బహూకరించాడు. అలాగే సంవత్సర కాలం పాటు విద్యార్థులకు మినరల్ వాటర్ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ గుండగాని స్రవంతి, గౌడ సంఘం ప్రెసిడెంట్ పెరుమండ్ల నవీన్, ఊరుగొండ సుధాకర్, ఊరుగొండ రామకృష్ణ, ముక్కెర రాజు, గట్టు శివశంకర్, గుండగాని తిరుపతి తదితరులు ఉన్నారు.